క్లుప్తంగా

లక్ష్మీదేవికి సారె సమర్పణ



పూజలు చేస్తున్న మహిళలు

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీలోని రంగపేటలో వెలిసిన శ్రీలక్ష్మీదేవికి శ్రీశైవక్షేత్ర వనితాశక్తి ఖానాపూర్‌శాఖ ఆధ్వర్యంలో సారె సమర్పించారు. బుధవారం మనసారె–మనసారా–మన అమ్మకు కార్యక్రమంలో భాగంగా సారె సమర్పించి అర్చకులు రాజశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేసినట్లు భక్తులు పేర్కొన్నారు. జితేందర్, మాధవి, గీతారాణి, సరిత, వాసవి, నీలిమ, రాధిక, స్రవంతి, లక్ష్మి ఉన్నారు.

సాయం అందజేత

ఖానాపూర్: మండలంలోని చందునాయక్ తండాలో ఆత్మహత్య చేసుకున్న మహేందర్ అనే రైతు కుటుంబాన్ని బుధవారం పెంబి జెడ్పీటీసీ సభ్యులు జానుబాయి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డి మాండ్ చేశారు. అనంతరం వారికి రూ.ఐదు వేల ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ నాయకులు పవన్, గోపాల్, చందు, శేఖర్, సాయి, మల్లేశ్ ఉన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



అమృతంను సన్మానిస్తున్న మిత్రులు

కుంటాల: మండలంలోని కల్లూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.అమృతం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి ఐకేరెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి,డీఈవో రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. బుధవారం కల్లూర్‌లో మిత్ర బృందం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోహన్, ముత్యం రావు, గంగారెడ్డి, రంజిత్ రెడ్డి, కొండల్‌రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్ సమస్య పరిష్కరించాలి

ఖానాపూర్: పట్టణ శివారులో 400 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో సెల్‌ఫోన్ సిగ్నల్ రావడం లేదని.. సమస్య పరిష్కరించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిగెల అనిల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ పరిమళ్ భౌమిక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. దీంతో ఇళ్లలో ఉండేవారు అత్యవసర వేళ 100, 108కు కూడా ఫోన్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. వంశీ, తరుణ్, షారుక్, తదితరులు ఉన్నారు.

బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు

కడెం: భారీ వర్షాల నేపథ్యంలో కడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బర్త్ వెయింటింగ్ రూం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. మండలంలోని మారుమూల ఉమ్మడి గంగాపూర్, అల్లంపల్లికి చెందిన గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికలపై అవగాహన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ 8, 9, 10వ తరగతి విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని గొడిసెరా గ్రామంలో మురుగు కాల్వ నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.8 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ పనులు ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు దత్తురాంపటేల్, గంగాధర్, కపిల్, డీలర్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

‘ఎస్టీ జాబితాలో చేర్చండి’

సోన్: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి వడ్డెర బంధు ప్రకటించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని పాక్‌పట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి దండుగుల సాయిలు, దేశెట్టి ఎల్లయ్య, శ్రీను, రాములు పాల్గొన్నారు.

గ్రామాల్లో నామట్టి-నాదేశం

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర గ్రామంలో నామట్టి- నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్మిస్తున్న అమృత వాటిక కోసం ఇంటింటికీ తిరిగి మట్టిని సేకరించారు. పంచప్రాణ్ ప్రతిజ్ఞ అనంతరం అమృత కలశాన్ని మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి పంపించారు. బీ జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీపురం నారాయణ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గంగాధర్, ఈరన్న, మల్లేశ్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు నామట్టి- నాదేశం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ జానుబాయి, గోవింద్, రాజు, రమేశ్ తదితరులు ఇంటింటికీ వెళ్లి మట్టి సేకరించారు.



ముధోల్ శివాలయంలో గోవులకు పూజ చేస్తున్న యువకులు



భైంసాలోని ఓ పాఠశాలలో..



నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో..



నిర్మల్‌లోని వశిష్ఠ ఇంపల్స్ ఈటెక్నో పాఠశాలలో..



లక్ష్మణచాంద: చామన్‌పల్లిలో శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో చిన్నారులు



లోకేశ్వరంలో గోపికల వేషధారణలో చిన్నారులు

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జిల్లావ్యాప్తంగా బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టి సందడి చేశారు. నిర్మల్‌లోని గాంధీచౌక్ మురళీకృష్ణ ఆలయంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కోలాటం ఆడారు. అంతకు ముందు కృష్ణుడి పల్లకి ఊరేగించారు. ముధోల్ శివాలయంలో గోవులకు పూజ చేసి యువకులకు కబడ్డీ పోటీలు ప్రారంభించారు. లక్ష్మణచాంద మండలం చామన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి నిర్వహించారు. సోన్ మండలంలోని న్యూబొప్పారంలో శ్రీకృష్ణుడి ప్రతిమను వీధుల్లో ఊరేగించారు. హరేరామకృష్ణ మందిరంలో హోమాలు నిర్వహించి ధ్వజారోహణ చేశారు. ఖానాపూర్ మండలం తర్లపాడ్ హనుమాన్ ఆలయం వద్ద ఉట్టికొట్టే వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



జిల్లాకేంద్రంలో గోపాలుడు



నిర్మల్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

లక్ష్మణచాంద: జిల్లాకు కేంద్రప్రభుత్వం రైల్వేలైన్ మంజూరు చేయడంతో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బుధవారం మండలకేంద్రంలో సర్పంచ్ ముత్యంరెడ్డి, వడ్యాల్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోవర్ధన్, రాచాపూర్‌లో బీజేవైఎం నాయకులు హరీశ్ ఆధ్వర్యంలో పీఎం చిత్ర పటాలకు క్షీరాభికం చేశారు. ఎంపీటీసీ సభ్యులు నర్సారెడ్డి, హరీశ్, పోశెట్టి, రవి, అశోక్, రాజు, మధుకర్, గంగాధర్, నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): రైల్వేలైన్ మంజూరు చేసినందుకు బీజేపీ నాయకులు మండలకేంద్రంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలాధ్యక్షుడు ఠాకూర్ అర్జున్‌సింగ్, బర్కుంట నరేందర్, రాజేందర్, నవీన్, సాయికృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.



లక్ష్మణచాందలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సారంగపూర్: మండలవ్యాప్తంగా ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్, చంద్రప్రకాశ్, రాజేశ్వర్ ఉన్నారు.

సోన్: మండలంలోని గ్రామాల్లో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ నాయకులు మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, గంగారెడ్డి, హరీశ్‌రెడ్డి, నర్సారెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.



సారంగపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

మామడ:మండలంలోని కొరిటికల్‌లో నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కిసాన్ మోర్చా నాయకులు లింగారెడ్డి బాపురెడ్డి, గణపతి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని తల్వేద, వెంగ్వాపేట్, న్యూముజ్గి గ్రామాల్లో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు తోకల అనిల్, వెంగ్వాపేట్ సర్పంచ్ గంగయ్య, జమాల్, శ్రీనివాస్, నవీన్, ఉదయ్, నరేశ్, సాయి, గంగయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

కుంటాల: పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అంగన్‌వాడీ టీచర్ గంగాజ్యోతి, ఆశవర్కర్ సంతోషి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని కల్లూర్ వీవో భవనంలో వివిధ ఆహార పదార్థాలు ప్రదర్శించారు. సర్పంచ్ పద్మాబాయి, ఏపీఎం అశోక్, సీసీ పెంటన్న, వీఓ అధ్యక్షురాలు సుజాత, వీవోఏ పుష్పలత, మహిళలు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని మొగ్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ సంగీత పోషకాహారం ప్రదర్శించి వివరించారు. సర్పంచ్ పుండలిక్, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరం: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని బాగాపూర్ గ్రామంలో పోషన్‌అభియాన్ నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు.



కుభీర్‌లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కుభీర్: మండల కేంద్రంలోని శివాలయంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగా హన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, అంగన్‌వాడీలు యశోద, సత్యశీల, గాయత్రి, కృష్ణవేణి, విజయ, ఆశావర్కర్ సులోచన ఉన్నారు.

వ్యాపారులకు గొడుగులు పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని అంగడిబజార్ వారసంతలో వర్షంలో ఇబ్బందులు పడుతున్న రైతులు, వ్యాపారులకు బీఆర్‌ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం 450 గొడుగులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గొడుగులు పంపిణీ చేసినట్లు జాన్సన్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు, వ్యాపారులు ఉన్నారు.

ఉత్సాహంగా తీజ్ సంబురాలు

ఖానాపూర్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం తీజ్ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంట నిర్వహించిన ర్యాలీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ పాల్గొని చిన్నారులతో నృత్యాలు చేశారు. హెచ్‌ఎం రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.



గొడుగు అందిస్తున్న జాన్సన్‌నాయక్

ఈరోజు

గణేశ్ ఉత్సవ సమితి సమావేశం

నిర్మల్: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని నిర్మల్ గణేశ్ ఉత్సవ సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వీహెచ్‌పీ పట్టణాధ్యక్షుడు ముప్పిడి రవి ఓ ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని దేవరకోట లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం సాయంత్రం ఐదు గంటలకు కమిటీ ఎన్నిక సమావేశం ఉంటుందని చెప్పారు. దీనికి జిల్లాకేంద్రంలోని అన్ని గణేశ్ మండపాల బాధ్యులు హాజరై..ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని ఆయన కోరారు.

సన్మానం

నిర్మల్‌రూరల్: జిల్లాలో ఇటీవల పదోన్నతి, ఉత్తమ ఉద్యోగిగా అవార్డు స్వీకరించిన మున్నూరు కాపు ఉద్యోగులకు గురువారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మున్నూరు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర్, శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్ మున్నూరుకాపు సంఘ భవనంలో మధ్యాహ్నం మూడు గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. పదోన్నతి పొందిన, అవార్డు స్వీకరించిన మునురుకాపు సభ్యులు హాజరు కావాలని వారు కోరారు.

విద్యుత్ సరఫరా బంద్

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లైన్ ఇన్‌స్పెక్టర్ గిరీశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.





కిక్కిరిసిన ఏరియాస్పత్రి

జిల్లావాసులు 15రోజులుగా విషజ్వరాలతో బాధపడుతున్నారు. దీంతో జిల్లా కేంద్రంలోని ఏరియాస్పత్రి కిటకిటలాడుతోంది. వరండాలోనూ బెడ్లు వేసి డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. మరిన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందుల్లేకుండా చూడాలని రోగులు వేడుకుంటున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సంక్షిప్త వార్తలు

ఉన్నతంగా రాణించాలి

భైంసాటౌన్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని భైంసా ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్ పి శ్రీనివాస్ అన్నారు. ఎల్‌ఐసీ 67వ వార్షికోత్సవం పురస్కరించుకుని బుధవారం భైంసాలోని కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అతిథిగా హాజరైన ఆరాధన హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏజెంట్లు ఆడెపు శ్రీనివాస్, గంగాధర్, అశోక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

లోకేశ్వరం: తమ సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లు బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ మోతీరాంకు వినతిపత్రం అందించారు. ఆ సంఘం అధ్యక్షులు ఫర్హానా, విజయ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సురేఖ, సునీత, విమల, ప్రభావతి, వసంత, దేవిక, ముత్తవ్వ, నర్సవ్వలు ఉన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

సారంగపూర్: సోషల్ మీడియాలో జెడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై వసంత్‌కు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ జెడ్పీటీసీ వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తే సహించబోమన్నారు. నర్సయ్య, అబ్దుల్‌హాదీ, అహ్మద్ ముక్తార్, షేక్ సలీం, భోజాగౌడ్ తదితరులు ఉన్నారు.

పాతపెన్షన్ విధానం అమలు చేయాలి

నిర్మల్:తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాత పెన్షన్ స్కీమ్‌కు మద్దతివ్వాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండన్నగారి కృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగులు దాదాపు రెండు లక్షలకు చేరువలో ఉన్నారని.. వీరందరి కుటుంబసభ్యుల ఓట్లు వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారుతాయని పేర్కొన్నారు.

సన్మానం

భైంసా: బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బోస్లే బాజీరావును పలువురు సన్మానించారు. బుధవారం భైంసా పట్టణంలో తానూరు, కుభీర్ మండలాల యువకులు శాలువాలతో సన్మానించారు.

మంత్రిని కలిసిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

నిర్మల్‌టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని మంత్రి తెలిపారు. ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ, ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని నిర్మల్ మున్నూరు కాపు మిత్ర మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్మల్‌లో నిర్మిస్తున్న మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్ రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అప్పాల గణేశ్, సభ్యులు ఉన్నారు.

‘గండిరామన్న’లో గోశాల



ఆలయ ప్రాంగణంలో నిర్మించిన గోశాల



గోశాలలో గోపాలుడి విగ్రహం

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన లక్కడి సోదరులు
- నేడు మంత్రి ఐకేరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

నిర్మల్: సహ్యాద్రి పర్వతాల చివరి సానువుల్లో చుట్టూ పచ్చని చెట్లు, కట్టి పడేసే ప్రకృతి అందాలతో గండిరామన్న ఆలయ ప్రాంగణం ఆకట్టుకుంటోంది. జిల్లాకేంద్రం శివారులోని ఈ ఆలయప్రాంగణంలో ఇకపై అంబారావం వినిపించనుంది. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయ ట్రస్టీ లక్కడి జగన్ మోహన్‌రెడ్డి, ఆయన సోదరుడు జైపాల్‌రెడ్డి కలిసి గోశాల నిర్మించారు. ఈనెల 7న గురువారం దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఈ గోశాలను ప్రారంభించనున్నారు.

దినదినాభివృద్ధి..

చారిత్రక, పౌరాణిక నేపథ్యం కలిగిన గండిరామన్న దత్తసాయి ఆలయప్రాంగణం దినదినాభివృద్ధి చెందుతోంది. భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా ఇక్కడ రామేశ్వరుడు, దత్తాత్రేయుడు, సాయినాథుడు నిత్య పూజలందుకుంటున్నారు. ఆలయ సింగిల్ ట్రస్టీగా వచ్చినప్పటి నుంచి లక్కడి సోదరులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో మరో రూ.రెండు కోట్లకు పైగా సొంతడబ్బులు ఖర్చు చేశారు. దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మరో రూ.2.25 కోట్లు ఆలయాభివృద్ధికి విడుదల చేశారు.

పౌరాణిక చరిత్ర..

ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న నిర్మల్ శివారులోని గండి రామన్న క్షేత్రానికి పౌరాణిక చరిత్ర ఉంది. సీతమ్మను వెతుకుతూ లంకకు వెళ్తున్న రామలక్ష్మణులు మార్గమధ్యలో ప్రశాంతంగా కనిపించిన ఇక్కడి గండిరామన్న గుహల్లో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేసినట్లు చెబుతారు. తన కార్యసాధనలో విజయాన్ని పొందేందుకు శివుడిని మొక్కుకున్నాడని.. ఆ విధంగానే రాముడు లంకలో రావణుడిని ఓడించాడని పేర్కొంటారు. అందుకే ప్రశాంతత, విజయానికి ప్రతీకగా ఇక్కడి గుహలు నిలిచినట్లు చెబుతుంటారు.

భక్తుల కోసం..



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గండి రామన్న ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేశాం. అలాగే మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గోవుల సౌకర్యం కోసం గోశాల నిర్మించాం. ఇందులో అన్ని రకాల ఆవులు ఉంటాయి. వాటి పూర్తి నిర్వహణ బాధ్యత మాదే.

– లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలయట్రస్టీ

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం..

తమ తల్లిదండ్రులైన లక్కడి కృష్ణవేణి–రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆలయంలో పనులు చేసిన లక్కడి సోదరులు తాజాగా గోశాల నిర్మించారు. ఇప్పటికే శివాలయం, దక్షిణాభిముఖ ఆంజనేయాలయం, షిరిడి తరహాలో నందదీప్, గురుస్తాన్, చావడిలను నిర్మించారు. సాయిబాబా, దత్తాత్రేయస్వామి విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కల్యాణ మండపం నిర్మించారు.

విద్యార్థినికి సన్మానం

భైంసా: ముధోల్‌కు చెందిన గంగదరోల్ల చంద్రకళ–ముత్యన్న దంపతుల కుమార్తె గంగోత్రి ఎంబీబీఎ స్‌లో సీటు సాధించింది. బుధవారం గంగోత్రిని గ్రామపెద్దలు సన్మానించి అభినందించారు. సర్పంచ్ రాజేందర్, రమేశ్, భూషణ్, సుభాష్, సతీష్,రాజు, తదితరులున్నారు.